Telugu Bhakti Pages
www.telugubhakti.com

# శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు

## రాగము - నాదమామక్రియ - ఏకతాళము

కోదండరామ కోదండరామ
కోదండ మాం పాహి కోదండరామ ॥
నీదండ నాకు నీ వెందు బోకు
వాదేల నీకు వలదు పరాకు ॥ ॥కోదం॥

జయ రఘువీర జగదేకశూర
భయనివార భక్తమందార ॥ ॥కోదం॥

మణిమయభూష మంజలభాష
రణవిజయఘోష రమణీయవేష ॥ ॥కోదం॥

తల్లివి నీవె తండ్రివి నీవె
దాతయు నీవె దైవము నీవె ॥ ॥కోదం॥

సరసిజనేత్ర సౌందర్యగాత్ర
పరమపవిత్ర భవ్యచరిత్ర ॥ ॥కోదం॥

దశరథబాల దాసానుకూల
దశముఖకాల ధరణీశపాల ॥ ॥కోదం॥

మంజులభాష మణిమయభాష
కుంజరపోష కువలయవేష ॥ ॥కోదం॥

మురళీవిలోల మునిజనపాల
తులసీవనమాల తుంబురులోల ॥ ॥కోదం॥

రావణభంగ రమణీయాపాంగ
పావనలింగ పాదాబ్జభృంగ ॥ ॥కోదం॥

లాలితహాస లక్ష్మీవిలాస
పాలితదాస భద్రాద్రివాస ॥ ॥కోదం॥

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

శ్రీవిజయరామ శ్రీతులసీదామ
పావననామ భద్రాద్రిధామ ॥ ॥కోదం॥